# దూరవిద్యా కేంద్రం

## CENTRE FOR DISTANCE EDUCATION

నాక్ ద్వారా "B" గ్రేడ్ గుర్తింపు పొందింది

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## POTTI SREERAMULU TELUGU UNIVERSITY

# సమాచార సంపుటి

## P R O S P E C T U S

## 2019-20

ఫోన్స్ : 040-23241923

Website: www.teluguuniversity.ac.in

e-mail: distance@teluguuniversity.ac.in

# దూరవిద్యాకేంద్రం
# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.


---

**శ్రీ వి. అనిల్ కుమార్, IAS**
ఉపాధ్యక్షులు I/c

## ఉపాధ్యక్ష వచనం



జీవితమంతా అధ్యయనం చేయాలనే అభిలాష నేడు ప్రతి ఒక్కరిలోనూ ఎక్కువవుతున్నది. వయస్సుతో నిమిత్తం లేకుండా కొత్త విషయాలు తెలుసుకోవాలి, ఆయా రంగాల్లో పరిశోధన ద్వారా ప్రావీణ్యం సంపాదించి పట్టాపొందాలి అనే ధ్యేయంతో పలువురు విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని గ్రహించిన విశ్వవిద్యాలయాలు దూరవిద్య ద్వారా పలు నూతన కోర్సులను ప్రారంభించి విద్యార్థులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నాయి. ఇది విద్యావిధానంలో పెనుమార్పులకు నాంది పలికింది. దీని ప్రభావం గత శతాబ్ది ఉత్తరార్థం నుంచీ ప్రస్ఫుటమవుతూ వస్తున్నది. ఈ పరివర్తన దిశలో దూరవిద్యావిధానాన్ని ప్రధాన సాధనంగా చేసుకొని లక్షల మందికి ఉన్నత విద్యను అందించడం జరుగుతున్నది. నేరుగా తరగతులకు హాజరై విద్యనభ్యసించడం వీలుపడని ఉద్యోగులు, గృహిణులు, రెగ్యులర్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు తదితరులకు దూరవిద్య ఒక వరంగా మారింది. భవిష్యత్తులో కూడా దూరవిద్య ప్రాధాన్యం మరింత పెరుగుతుందనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. దేశవ్యాప్తంగా దూరవిద్య విస్తరించడానికి విస్తృతావకాశాలున్నాయి.

తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, చరిత్ర తదితర రంగాల్లో సమగ్ర వికాసం లక్ష్యంగా 1985 డిసెంబర్ 2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటైంది.

2001లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రాన్ని నెలకొల్పింది. ప్రధానంగా తెలుగు విశ్వవిద్యాలయ లక్ష్యాలు ప్రతిబింబించే కోర్సులనే దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్నది. వ్యాపారదృష్టికి తావివ్వకుండా తెలుగు వారి భాష, సాహిత్యం, సంస్కృతులకు ప్రాచుర్యం కల్పించడం, వీటిని ముందుతరాలకు అందించడం ధ్యేయంగా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. సంగీతం, టెలివిజన్ జర్నలిజం, జ్యోతిషం, సినిమా రచన వంటి విషయాల్లో కోర్సులను నిర్వహిస్తున్నది. దూరవిద్యాకేంద్రంలో కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ కొత్తగా చేరదలచుకునే వారికి విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతున్నది.

ఈ విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కోర్సులకు సంబంధించిన సమగ్ర సమాచారం ఈ ప్రాస్పెక్టస్‌లో పొందుపరుస్తున్నాం. 2019–20 విద్యా సంవత్సరం దూరవిద్య కోర్సుల సమాచార సంపుటి మీకు కావాల్సిన సమాచారాన్ని అందించి కోర్సులు పూర్తి చేసేందుకు దోహదపడుతుందని భావిస్తున్నాను.

(వి. అనిల్ కుమార్)

## విద్యాత్మక ప్రణాళిక – 2019-20

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రవేశ దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేది | : | 15.10.2019 |
| 2. | రూ. 200/–ల ఆలస్య రుసుంతో దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేది | : | 31.10.2019 |
| 3. | అనుసంధాన తరగతుల నిర్వహణ | : | జూన్ / జూలై 2020<br>ప్రవేశం పొందిన విద్యార్థులకు SMS ద్వారా తేదీలు తెలియజేయడం జరుగుతుంది. ఇట్టి సమాచారాన్ని విశ్వవిద్యాలయం Website లో పొందుపరచడం జరుగుతుంది. |
| 4 | సి.సి.ఎం.టి. రెస్పాన్స్ పత్రాల సమర్పణ | : | ఆగష్టు, 2020 |
| 5. | టెలివిజన్ డాక్యుమెంటరీ సి.డి. సమర్పణ | : | ఆగష్టు, 2020 |
| 6. | వార్షిక పరీక్షలు | : | సెప్టెంబరు/ అక్టోబరు 2020 |

★★★

1. పరిచయం

2. దరఖాస్తు చేసుకునే విధానం

3 అర్హతలు

4. కోర్సు ఫీజులు మరియు పరీక్ష ఫీజుల వివరాలు

5. పాఠ్య సామగ్రి మరియు పేపర్ల వివరాలు

6. అనుసంధాన తరగతులు (కాంటాక్టు తరగతులు)

7. డాక్యుమెంటరీ సి.డి.

8. మూల్యాంకనం, ఉత్తీర్ణత శ్రేణుల వివరాలు

9. మెరుగుదల పరీక్ష

10. పరీక్షాకేంద్రం కేటాయింపు

11. పునఃప్రవేశం

12. ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు

13. కోర్సులో తిరిగి నమోదు చేసుకోవడం

14. ప్రాంతీయ కేంద్రాలు

15. వార్షిక పరీక్షలకు నమోదు, దరఖాస్తు ఫారం సమర్పించే విధానం

16. సర్టిఫికెట్లు పొందే విధానం

17. కోర్సు నిర్వహణ

18 ప్రవేశ దరఖాస్తు ఫారం

19. వార్షిక పరీక్ష దరఖాస్తు ఫారం


★ ★ ★

## 1. పరిచయం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, చరిత్ర, జానపద విజ్ఞానం తదితర రంగాలలో వారి అవసరాలను తీర్చాలనే సమున్నత లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1985 లో తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది. దేశంలో ఉన్న ఐదు భాషా విశ్వవిద్యాలయాలలో ఇది ఒకటి. స్థాపించిన అనతి కాలంలోనే ఈ విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, పత్రికారచన, లలిత కళలు వంటి అనేక రంగాలలో విశేష కృషి సలిపింది.

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా శ్రీశైలం, రాజమండ్రి, కూచిపూడి, వరంగల్‌లలో ఈ విశ్వవిద్యాలయానికి ప్రాంతీయ ప్రాంగణాలు ఉన్నాయి. హైదరాబాదులోని ప్రధాన ప్రాంగణంలో భాష, లలితకళలు, పత్రికా రచన, జ్యోతిషం, తులనాత్మక అధ్యయనం, అనువాదం వంటి అధ్యయనాంశాలలో వివిధ స్థాయిల్లో కోర్సులు ఉన్నాయి. అలాగే రాజమండ్రి ప్రాంగణంలో తెలుగు సాహిత్యం, శ్రీశైల ప్రాంగణంలో తెలుగువారి చరిత్ర, వరంగల్ ప్రాంగణంలో జానపద విజ్ఞానం, పేరిణి, ఆంధ్రనాట్యం, కూచిపూడి ప్రాంగణంలో కూచిపూడి నృత్యంవంటి అధ్యయనాంశాలలో వివిధ స్థాయిల్లో కోర్సులు ఉన్నాయి.

బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణ సేవలు లక్ష్యంగా విశ్వవిద్యాలయం మొత్తం ఆరు పీఠాలు, ఒక కళాశాల, పదహారు శాఖలు, ఐదు కేంద్రాలతో తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. ఇవి కాక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పన్నెండు సంగీత, నృత్య కళాశాలల విద్యాత్మక పర్యవేక్షణ కూడా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది.

పరిశోధన, పి.జి., పి.జి. డిప్లొమా, డిప్లొమా అండ్ సర్టిఫికెట్ స్థాయిలలో మొత్తం 59 కోర్సులను రెగ్యులర్ విధానంలో విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. విశాలమైన ఆడిటోరియం, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాల్, చిత్రవాణి (ఆడియో–విజువల్ స్టూడియో) వంటి సౌకర్యాలతో పాటు కంప్యూటర్ నెట్ వర్కింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అందిస్తున్న సంప్రదాయ, విలక్షణమైన కోర్సులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో 2001లో విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రాన్ని నెలకొల్పింది. దేశంలోనే ప్రప్రథమంగా ప్రస్తుతం పి.జి. డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులను దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తోంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖలు బోధన, పరిశోధన నిర్వహిస్తున్న అంశాలలోనే దూరవిద్యాకేంద్రం కోర్సులను నిర్వహిస్తున్నది.

## 2. దరఖాస్తు చేసుకునే విధానం

### 2.1. దరఖాస్తు పత్రం – ప్రాస్పెక్టస్ పొందడం

రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరున హైదరాబాదులో చెల్లుబాటు అయ్యే విధంగా ఏదైనా జాతీయ బ్యాంకులో రూ. 300/–లు డి.డి. తీసి ఆ డి.డి.ని **డైరెక్టర్, దూరవిద్యాకేంద్రం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్–4** వారికి సమర్పించి, దరఖాస్తు పత్రాన్ని ప్రాస్పెక్టస్ తో పాటు స్వయంగా పొందవచ్చు. నగదు, చెక్కులు, పోస్టల్ ఆర్డర్, మనియార్డరు తీసుకోబడవు. దరఖాస్తు పత్రాన్ని, ప్రాస్పెక్టస్‌ను పోస్టు ద్వారా పొందగోరేవారు డిమాండ్ డ్రాఫ్టు రూ. 400/–లకు తీసుకొని, డి.డి.తో పాటు అభ్యర్థులు తాము ఏ కోర్సులో ప్రవేశం పొందదలచుకున్నారో తెలియజేస్తూ అభ్యర్థన లేఖ పంపాలి. అభ్యర్థులు తమ పేరు, చిరునామా, ఫోన్ నెంబరు, కోర్సు పేరును డ్రాఫ్టు వెనుక వైపు స్పష్టంగా రాయాలి. దరఖాస్తు పత్రం, ప్రాస్పెక్టస్‌ను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.teluguuniversity.ac.in నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఇలా డౌన్ లోడ్ చేసుకున్నవారు రూ. 300/–లు, డి.డి.తో పాటు నిర్దేశించిన కోర్సు ఫీజును డి.డి. రూపంలో ప్రవేశ దరఖాస్తు ఫారానికి జతచేయాలి.

### 2.2. దరఖాస్తు పత్రంతో జతపరచవలసినవి

2.2.1. ప్రవేశార్హత గల అభ్యర్థులు **"రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్"** పేరున ఆయా కోర్సులకు నిర్దేశించిన ఫీజును డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ఏదైనా జాతీయ బ్యాంకులో తీసుకుని దాన్ని దరఖాస్తు పత్రంతో పాటు సమర్పించాలి. కోర్సు ఫీజుకి సంబంధించి డి.డి. సమర్పించని ఎడల దరఖాస్తు నమోదు చేసుకోవడం జరుగదు.

2.2.2. నిర్దేశించిన చోట ఇటీవల తీయించుకున్న పాస్ పోర్టు సైజు ఫోటోలను అతికించాలి.

2.2.3. ఆ కోర్సుకు నిర్దేశించిన అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్ (మార్కుల జాబితా, ప్రొవిజినల్ డిగ్రీ సర్టిఫికెట్, ఎస్.ఎస్.సి., సర్టిఫికెట్స్ మరియు ఆధార్ కార్డు) ఒరిజినల్ ప్రతులను, రెండు (2) సెట్స్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతోపాటు సమర్పించాలి.

2.2.4. పోస్టు ద్వారా దరఖాస్తు పంపేవారు వెరిఫికేషన్ తర్వాత ఒరిజినల్ సర్టిఫికెట్లను స్పీడ్ పోస్టు ద్వారా విశ్వవిద్యాలయమే విద్యార్థుల చిరునామాకు పంపడం జరుగుతుంది.

2.2.5. సంగీత విశారద ప్రోగ్రాముకు దరఖాస్తు చేసే అభ్యర్థులు వయస్సు ధ్రువపత్రం నకలు ప్రతిని సమర్పించాలి.

2.2.6. దరఖాస్తు పత్రం నేరుగా సమర్పించే అభ్యర్థులు దూరవిద్యాకేంద్రంలో ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకొని వాటిని వెంటనే తీసుకోవచ్చు.

2.2.7. ఏదైనా ప్రోగ్రాములో ప్రవేశం పొందిన విద్యార్థులు తమ ప్రవేశాన్ని రద్దు చేసుకున్న పక్షంలో తాము చెల్లించిన ఫీజు వాపసు చేయడం జరగదు.

### 2.3. పూర్తిచేసిన దరఖాస్తుపత్రం సమర్పించడం

అన్ని విధాలా పూర్తి చేసిన దరఖాస్తు పత్రాన్ని (అవసరమైన ధ్రువపత్రాలు, కోర్సు ఫీజు డి.డి.ని జతపరచి) **రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004, తెలంగాణ** అనే చిరునామాకు నిర్దేశించిన గడువు తేది:15.10.2019 లోగా వ్యక్తిగతంగా గానీ, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా గానీ సమర్పించాలి.

### 2.4. ప్రవేశ ఫీజు మరియు పరీక్ష ఫీజు

2019–20 విద్యాసంవత్సరంలో ప్రవేశం పొందే విద్యార్థులు ఒకేసారి ప్రవేశ ఫీజు మరియు పరీక్ష ఫీజుతో కలిపి ఒకే డి.డి. చెల్లించవలసి ఉంటుంది.

### 2.5. రెండవ, తదుపరి సంవత్సరాల కోర్సు ఫీజు చెల్లించడం

వార్షిక పరీక్షలు అయిన వెంటనే, పరీక్షా ఫలితాలతో సంబంధం లేకుండా తదుపరి సంవత్సరం కోర్సు ఫీజు మరియు పరీక్ష ఫీజుతో కలిపి ఒకే డి.డి.ని చెల్లించవలసి ఉంటుంది. కోర్సు ఫీజు మరియు పరీక్ష ఫీజు చెల్లించిన వారందరూ పాఠ్యసామగ్రి పొందడానికి అర్హులు.

**3. అర్హతలు**

- **పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం :** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు :** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **డిప్లొమా ఇన్ జ్యోతిషం :** ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్ (లలిత సంగీతం) :** చదవడం, రాయడం వచ్చి ఉండాలి. లలిత సంగీతం పట్ల ఆసక్తి కలిగి ఉండాలి.
- **డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్ :** ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై ఉండాలి.
- **సర్టిఫికెట్ కోర్సు ఇన్ జ్యోతిషం :** ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై ఉండాలి.
- **సంగీత విశారద :** ఈ కోర్సు మొదటి సంవత్సరంలో చేరే నాటికి అభ్యర్థి వయస్సు 12 సంవత్సరాలు నిండి ఉండాలి.
- **సర్టిఫికెట్ కోర్సు ఇన్ మోడరన్ తెలుగు :** ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ కోర్సు తెలుగు రాని వారి కోసం ముఖ్యంగా తెలుగు భాషేతరుల ఉపయోగం కోసం ఉద్దేశించింది.

  **ప్రాథమిక స్థాయి నుంచి పి.జి** వరకు ఇంగ్లీష్ మీడియంలో చదివిన వారు కూడా ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులు

★ ★ ★

**4. కోర్సుల వివరాలు మరియు పరీక్ష ఫీజుల వివరాలు**

**కాలవ్యవధి, మాధ్యమం, ఫీజులు (ఒక్కో సంవత్సరానికి)**

| క్రమ సంఖ్య | కోర్సు పేరు | కాలవ్యవధి | మాధ్యమం | మొదటి సంవత్సరం కోర్సు ఫీజు రూ.లలో | | | రెండవ సంవత్సరం కోర్సు ఫీజు రూ.లలో | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | కోర్సు ఫీజు | పరీక్ష ఫీజు | మొత్తం రూ. | కోర్సు ఫీజు | పరీక్ష ఫీజు | మొత్తం రూ. |
| | **పి.జి. డిప్లొమా కోర్సులు** | | | | | | | | |
| 1. | టెలివిజన్ జర్నలిజం | ఒక సంవత్సరం | తెమీ/ఇమీ | 5200/- | 800/- | 6000/- | --- | --- | --- |
| 2. | జ్యోతిర్వాస్తు | ఒక సంవత్సరం | తెమీ/ఇమీ | 4000/- | 800/- | 4800/- | --- | --- | --- |
| | **డిప్లొమా కోర్సులు** | | | | | | | | |
| 3 | లలిత సంగీతం | రెండు సంవత్సరాలు | తెమీ/ఇమీ | 3200/- | 600/- | 3800/- | 3200/- | 800/- | 4,000/- |
| 4 | సినిమా రచన | ఒక సంవత్సరం | తెమీ/ఇమీ | 6200/- | 800/- | 7000/- | --- | --- | --- |
| 5 | జ్యోతిషం | ఒక సంవత్సరం | తెమీ/ఇమీ | 2600/- | 800/- | 3400/- | --- | --- | --- |
| | **సర్టిఫికెట్ కోర్సులు** | | | | | | | | |
| 6 | జ్యోతిషం | ఒక సంవత్సరం | తెమీ/ఇమీ | 1600/- | 800/- | 2400/- | --- | --- | --- |
| 7 | సంగీత విశారద | ఆరు సంవత్సరాలు | తెమీ/ఇమీ | 1600/- | 600/- 1st year to 5th year | 2200/- | 1600/- | 800/- 6th year | 2,400/- |
| 8 | ఆధునిక తెలుగు | ఒక సంవత్సరం | తెమీ | 1100/- | 800/- | 1900/- | --- | --- | --- |

**5. పాఠ్య సామగ్రి మరియు పేపర్ల వివరాలు (కాలపరిమితి)**

## 5.1. పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం (మార్కులు : 500) (ఒక సంవత్సరం)

పేపర్–1: టెలివిజన్ చరిత్ర

పేపర్–2: టెలివిజన్ రిపోర్టింగ్

పేపర్–3: టెలివిజన్ స్క్రిప్ట్ రచన

పేపర్–4: టెలివిజన్ ప్రొడక్షన్

పేపర్–5: ప్రాజెక్ట్ (8 నిముషాల నిడివికల డాక్యుమెంటరీ న్యూస్ ఫీచర్)

## 5.2. పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు (మార్కులు : 400) (ఒక సంవత్సరం)

పేపర్–1: వాస్తుశాస్త్రం – ఆధునిక నిర్మాణ శిల్పం (ఆర్కిటెక్చర్)

పేపర్–2: ఆధునిక వాస్తు కళ (వాస్తు బేసిక్ ఆర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్)

పేపర్–3: జ్యోతిషశాస్త్రం–ప్రాథమిక అంశాలు

పేపర్–4: దేవాలయ వాస్తు – శిల్పరీతులు

## 5.3. డిప్లొమా ఇన్ జ్యోతిషం (మార్కులు: 300) (ఒక సంవత్సరం)

పేపర్–1: ఖగోళ విజ్ఞానం, ప్రాచ్య, పాశ్చాత్య పద్ధతులు

పేపర్–2: ముహూర్తం – గోచారం – శాంతిప్రక్రియలు

పేపర్–3: వాస్తు–ప్రశ్న–వైద్యజ్యోతిషం

## 5.4. డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్ (లలిత సంగీతం) (రెండు సంవత్సరాలు)

**మొదటి సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–1: సిద్ధాంతం (థియరీ)

పేపర్–2: ప్రాయోగికం (ప్రాక్టికల్)

**రెండవ సంవత్సరం (మార్కులు : 300)**

పేపర్–1: సిద్ధాంతం (థియరీ)

పేపర్–2: ప్రాయోగికం (ప్రాక్టికల్)

పేపర్–3: ప్రాయోగికం (వాద్యపరికరాలతో)

## 5.5. డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్ (మార్కులు : 300) (ఒక సంవత్సరం)

పేపర్–1: ఫిల్మ్ స్క్రిప్ట్ రైటింగ్ – ఫండమెంటల్స్

పేపర్–2: రైటర్– స్క్రీన్ ప్లే

పేపర్–3: ఫిల్మ్ స్క్రిప్ట్ రైటింగ్ – ప్రాక్టికల్స్

## 5.6. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ జ్యోతిషం (మార్కులు : 200) (ఒక సంవత్సరం)

పేపర్–1: జ్యోతిషశాస్త్రం–ప్రాథమిక అంశాలు – స్వరూప స్వభావాలు

పేపర్–2: జ్యోతిషశాస్త్రం – ఫలనిర్ణయ విధానాలు

## 5.7. సంగీత విశారద (ఆరు సంవత్సరాలు)

**మొదటి సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–1: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–2: లక్ష్యం (ప్రాయోగికం)

**రెండవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–3: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–4: లక్ష్యం (ప్రాయోగికం)

**మూడవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–5: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–6: లక్ష్యం (ప్రాయోగికం)

**నాల్గవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–7: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–8: లక్ష్యం (ప్రాయోగికం)

**ఐదవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–9: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–10: లక్ష్యం (ప్రాయోగికం)

**ఆరవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–11: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–12: లక్ష్యం (ప్రాయోగికం)

## 5.8. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ మోడరన్ తెలుగు (CCMT) (మార్కులు : 200) (ఒక సంవత్సరం)

పేపర్–1: భాషాభ్యసనం –1

పేపర్–2: భాషాభ్యసనం –2

పేపర్–3: మౌఖిక పరీక్ష

★ ★ ★

## 6. అనుసంధాన తరగతులు (కాంటాక్టు క్లాసులు)

2019-20 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు 10 రోజులు అనుసంధాన తరగతులు హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది. అనుసంధాన తరగతులు జరిగే తేదీలను విద్యార్థులకు SMS ద్వారాను మరియు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో ఉంచడం జరుగుతుంది. అదే విధంగా పత్రికా ప్రకటన ద్వారా ఇవ్వడం జరుగుతుంది.

విద్యార్థులు ప్రవేశ సమయంలోనే కోర్సు ఫీజు, పరీక్ష ఫీజు ఒకేసారి చెల్లించాలి.

రెండవ సంవత్సరం మరియు తదుపరి సంవత్సరాల కోర్సు ఫీజులు మరియు పరీక్ష ఫీజులు మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు అయిన వెంటనే చెల్లించాలి. రెండేళ్ళు పై బడిన కోర్సులవారు వార్షిక పరీక్షలు కాగానే తదుపరి ఏడాది కోర్సు ఫీజు, పరీక్ష ఫీజు చెల్లించాలి.

## 7. డాక్యుమెంటరీ సి.డి.

(1) సి.సి.ఎం.టి. విద్యార్థులు వార్షిక పరీక్షార్థత కోసం ఆగష్టు, 2020 ప్రతిస్పందన పత్రాలు (రెస్పాన్స్ షీట్స్) సమర్పించాలి.

(2) పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం విద్యార్థులు తమ డాక్యుమెంటరీ సి.డి.ని ఆగష్టు, 2020 లోగా సమర్పించాలి.

(4) పైన తెలియజేసిన తేదీలలోపు సంబంధిత ప్రతిస్పందన పత్రాలు/డాక్యుమెంటరీ సి.డి.లు పంపని అభ్యర్థులకు హాల్ టికెట్లు పంపడంగానీ, పరీక్షలకు అనుమతించడం గానీ జరగదు.

## 8. మూల్యాంకనం, ఉత్తీర్ణత శ్రేణుల వివరాలు

కోర్సు పూర్తయిన తదుపరి సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా ఈ కింది విధంగా శ్రేణులు ఇవ్వడం జరుగుతుంది. శ్రేణులు ఇచ్చేటప్పుడు బ్యాక్ లాగ్ ద్వారాగానీ, మెరుగుదల ద్వారాగానీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థుల మార్కులు శ్రేణులకు పరిగణించబడవు.

**డిగ్రీ, డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులు**

1. **డిస్టింక్షన్ – 70 శాతం ఆ పైన**
2. **ప్రథమ శ్రేణి – 60 నుండి 70 శాతం లోపు**
3. **ద్వితీయ శ్రేణి – 50 నుండి 60 శాతం లోపు**
4. **సామాన్యశ్రేణి – 35 నుండి 50 శాతం లోపు**
5. **35 శాతం కంటే తక్కువ అయితే ఉత్తీర్ణత పొందకపోవడం**

## 9. మెరుగుదల పరీక్షలు

### అ) పేపరువారీ మెరుగుదల

- ఒక్క పేపరులో లేదా మొత్తం పేపర్లలో పేపరు వారీ మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది. అయితే వీరు మొదటి అటెంప్ట్ లోనే తమబ్యాచ్‌లో తమతో పాటు చేరిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు నిర్వహించినప్పుడు పరీక్ష రాసి పాసై ఉండాలి.
- ప్రథమ సంవత్సరానికి ఒకసారి, ద్వితీయ సంవత్సరానికి ఒకసారి వెంటనే వచ్చే వార్షిక పరీక్షల్లో మాత్రమే పేపరువారీ మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది.
- ప్రథమ సంవత్సరంలో గాని ద్వితీయ సంవత్సరంలో గాని మెరుగుదల పరీక్షలు రాయాలనుకునే అభ్యర్థులు తరువాత వెంటనే వచ్చే పరీక్షల్లో తరువాతి బ్యాచ్ విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు నిర్వహించినపుడు మెరుగుదల కోసం పరీక్ష రాయవలసి ఉంటుంది. **విద్యార్థి ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మొదటి అటెంప్ట్ లోనే ఒకటి లేదా రెండు మూడు పేపర్లలో మాత్రమే పాసైనప్పటికీ తరువాత వెంటనే వచ్చే పరీక్షల్లో బ్యాక్ లాగ్ (ఫెయిల్ అయిన పేపర్లు) పేపర్లతోపాటు పేపరువారీ మెరుగుదల రాసుకోవచ్చు. బ్యాక్‌లాగ్ పేపర్లు పాసైన తరువాత ఆ పాసైన బ్యాక్‌లాగ్ పేపర్లకు మెరుగుదల రాసుకోవడం వీలుపడదు. బ్యాక్ లాగ్ పేపర్లకు, మెరుగుదల రాసే పేపర్లకు వేర్వేరుగా దరఖాస్తు ఫారాలు సమర్పించాలి.**
- పేపరువారీ మెరుగుదలకు హాజరయ్యే అభ్యర్థులు రెండు పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన పరీక్షను డివిజన్ అవార్డు కోసం ఎంచుకునే అవకాశం ఉంటుంది.

  **నోటు** : ***బ్యాక్ లాగ్ అనగా పరీక్షలకు నమోదు చేసుకొని ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ పేపర్లలో పరీక్షకు హాజరు కాకపోవడం, లేదా ఫెయిల్ కావడం, లేదా తమ బ్యాచ్ విద్యార్థులతో పాటు పరీక్షలకు నమోదు చేసుకోకపోవడం.***

### ఆ) సమిష్టి మెరుగుదల :

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పేపరువారీ మెరుగుదలకు అన్ని అవకాశాలు పూర్తయిన అభ్యర్థులు కింది నిబంధనలకు లోబడి మొత్తంగా మెరుగుదల కోసం పరీక్షలు రాసుకోవడానికి అనుమతి పొందవచ్చు.

- పేపరువారీ కాకుండా మొత్తం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను మాత్రమే సమిష్టి మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది. ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలకు గాని, ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి గాని సమిష్టి మెరుగుదలకు హాజరు కావచ్చు. వీరు పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఏ సిలబస్, ఏ పరీక్ష విధానం అమలులో ఉంటుందో దాని ప్రకారమే మెరుగుదల పరీక్షలు రాయవలసి ఉంటుంది.
- ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలలో లేదా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి సమిష్టి మెరుగుదలకోసం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గతంలో (తొలిసారి) అన్ని పేపర్లు రాసి పాసైన వారు, మళ్ళీ (రెండవ సారి) అన్ని పేపర్లు మెరుగుదలకోసం రాసి పాసైన సందర్భంలో తొలిసారి లేదా రెండవ సారి రాసిన పరీక్షలలో దేనిలో ఎక్కువ మార్కులు వస్తే ఆ పరీక్ష మార్కులు మాత్రమే ఎంపిక చేసుకోవాలి. అంతేగానీ రెండు పరీక్షలలో పేపరు వారీగా బాగా మార్కులు వచ్చిన (ఒక్కొక్క పేపరును) పేపర్లను ఎంచుకునే వీలు ఉండదు.

- ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలలో లేదా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి సమిష్టి మెరుగుదల కోసం ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఒక్కో సంవత్సరానికి రెండు అవకాశాల చొప్పున మాత్రమే అనుమతించడం జరుగుతుంది. ఇది కూడా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలు రాసి పాసైన తరువాతి నాలుగు సంవత్సరాల కాలంలో మాత్రమే అనుమతించడం జరుగుతుంది.
- పైన పేర్కొన్న రెండు విధానాలలో మెరుగుదల పరీక్షలు రాసిన విద్యార్థులు డిస్టింక్షన్ కోసం గాని, మెడల్స్ కోసం గాని బహుమతుల కోసం గాని, మెరిట్ సర్టిఫికెట్ల కోసం గాని అర్హులు కారు.

**10. పరీక్షాకేంద్రం కేటాయింపు**

పరీక్షలు హైదరాబాద్, రాజమండ్రి, కూచిపూడి, శ్రీశైలం మరియు వరంగల్ ప్రాంగణాలలో నిర్వహించబడతాయి. విద్యార్థులు ప్రవేశ దరఖాస్తులో తెలియపరచిన చిరునామా ఆధారంగా ఆ చిరునామాకు దగ్గరగా ఉన్న పరీక్షాకేంద్రాన్ని కేటాయింపు చేయడం జరుగుతుంది. ఒకవేళ ప్రవేశ దరఖాస్తులో చూపించిన చిరునామాలో ఏమైనా మార్పు ఉన్నట్లయితే చిరునామా మార్పును దూరవిద్యాకేంద్రంలో ముందుగా నమోదు చేసుకోవలసి ఉంటుంది.

**11. పునఃప్రవేశం**

ఈ విశ్వవిద్యాలయంలో గాని మరే ఇతర విశ్వవిద్యాలయంలోగాని రెగ్యులర్ గా లేదా దూరవిద్య ద్వారా ఒక కోర్సు చేసిన అభ్యర్థులు తిరిగి అదే కోర్సులో ప్రవేశం పొందడానికి అర్హులు కారు.

**12. ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు**

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో లేదా మరే ఇతర విశ్వవిద్యాలయంతో కలుపుకొని ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు చేసుకోవడంగాని, ఒకే సమయంలో రెండు పరీక్షలకు నమోదు చేసుకోవడంగాని నిబంధనలకు విరుద్ధం.

**13. రీ రిజిస్ట్రేషన్**

దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న కోర్సులలో చేరే విద్యార్థులు కోర్సు కాలవ్యవధికి రెట్టింపు కాలంలోగా కోర్సు పూర్తి చేసుకోవలసి ఉంటుంది. నిర్ణయించిన కాలవ్యవధిలోగా కోర్సు పూర్తి చేసుకోలేని పక్షంలో వారి ప్రవేశాన్ని రద్దు చేయడం జరుగుతుంది.

**14. ద్వితీయ సంవత్సరంలోకి ప్రమోట్ కావడం**

ప్రథమ సంవత్సరం పరీక్షలకు నమోదు చేసుకున్న విద్యార్థులు మాత్రం వారు పరీక్షలు రాసిన లేదా ఏవైనా కారణాల చేత పరీక్షలు రాయకపోయినప్పటికీ రెండవ సంవత్సరంలోకి ప్రమోట్ అవుతారు.

**15. ప్రాంతీయ కేంద్రాలు**

దూరవిద్యాకేంద్రం ఈ కింది ప్రదేశాలలో ప్రాంతీయ కేంద్రాలను కలిగి ఉంది.

1. **సాహిత్యపీఠం,** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరు, రాజమండ్రి – 533 124, ఫోన్ నెం. 0883-2419322
2. **చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం,** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీశైలం-518 101, కర్నూలు జిల్లా. ఫోన్ నెం. 08524-287153
3. **శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం,** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి-521 136, కృష్ణాజిల్లా. ఫోన్ నెం. 08671-252246
4. **జానపద, గిరిజన విజ్ఞానపీఠం,** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, భద్రి ట్యాంక్ బండ్ రోడ్డు (హంటర్ రోడ్డు) వరంగల్ – 506 002. ఫోన్ నెం. 0870-2101309

**16. వార్షిక పరీక్షలకు నమోదు, దరఖాస్తు ఫారం సమర్పించే విధానం**

వార్షిక పరీక్షలు సాధారణంగా సెప్టెంబరు/అక్టోబరు నెలల్లో జరుగుతాయి. సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబడవు.

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులకు సంబంధించిన వార్షిక పరీక్షలు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం హైదరాబాద్, రాజమండ్రి, కూచిపూడి, శ్రీశైలం మరియు వరంగల్ ప్రాంతాలలో జరుగుతాయి.

మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు కలిపి ఒకేసారి రాసే విద్యార్థులు వార్షిక పరీక్షల దరఖాస్తు ఫారాన్ని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం విడివిడిగా సమర్పించాలి. రెండు సంవత్సరాలకు కలిపి ఒకే దరఖాస్తు ఫారాన్ని సమర్పించకూడదు. అదేవిధంగా డి.డి.లు కూడా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం విడివిడిగా ఉండాలి. డి.డి.లన్నీ **"రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్"** వారి పేరు మీద మాత్రమే తీయాలి. బ్యాంకు నుండి డిమాండు డ్రాఫ్టు తీసుకున్న తేదీ నుంచి 10 రోజులలోగా దూరవిద్యాకేంద్రానికి అందేవిధంగా పంపాలి. బ్యాక్ లాగ్, ఇంప్రూవ్ మెంట్ పరీక్షలు ఒకేసారి రాసే విద్యార్థులు కూడా వేరు వేరుగా దరఖాస్తు ఫారాలు సమర్పించాలి. డి.డి.లు కూడా వేరు వేరుగా తీసుకోవాలి.

వార్షిక పరీక్షల దరఖాస్తు ఫారాన్ని దూరవిద్యాకేంద్రం నుంచి విద్యార్థులకు పోస్టు ద్వారా పంపడంగానీ, దూరవిద్యాకేంద్రంలో ఇవ్వడం గానీ జరగదు. రెండవ / తదుపరి సంవత్సరాల కోసం మెరుగుదల రాసుకోవడం, బ్యాక్ లాగ్ పేపర్లు రాసుకోవడం, ఇతర అవసరాల నిమిత్తం పరీక్ష దరఖాస్తు ఫారాన్ని అవసరమైనన్ని ప్రతులు జిరాక్స్ తీసుకుని భద్రపరచుకోవలసి ఉంటుంది.

**బ్యాక్ లాగ్, ఇంప్రూవ్ మెంట్ పరీక్షల ఫీజు వివరాలు:**

| | |
|---|---|
| ఒకటి లేదా రెండు పేపర్ల వరకు | రూ. 300 +100 = 400/-లు |

అవసరమైన సమాచారాన్ని, పత్రాల్ని, పొందుపరచి, డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో నిర్దేశించిన ఫీజు చెల్లించని దరఖాస్తు ఫారాల్ని తిరస్కరించడం జరుగుతుంది. ఈ విషయంలో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.

కోర్సులో ప్రవేశించిన వెంటనే విద్యార్థులకు రిజిస్ట్రేషన్–కం–హాల్ టికెట్ నంబరు మరియు గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుంది. ఈ నెంబర్ నే పరీక్ష దరఖాస్తు ఫారంలో మూడు చోట్ల వేయవలసి ఉంటుంది. విశ్వవిద్యాలయంతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలలో ఈ నెంబర్ తప్పక రాయాలి. దరఖాస్తు ఫారంపై అవసరమైన చోట్ల విద్యార్థులు మాత్రమే విధిగా సంతకాలు చేయాలి.

వార్షిక పరీక్ష దరఖాస్తు పత్రం రెగ్యులర్ పరీక్షలకోసమైతే రెగ్యులర్ గడిలో, బ్యాక్‌లాగ్ పరీక్షలకోసమైతే బ్యాక్‌లాగ్ గడిలో, మెరుగుదల పరీక్షలకోసమైతే ఇంప్రూవ్‌మెంట్ గడిలో దరఖాస్తు పత్రం, హాల్ టికెట్‌లపై మూడు చోట్ల మార్కు (✓) చేయవలసి ఉంటుంది.

**17. సర్టిఫికెట్లు పొందే విధానం**

| | | |
|---|---|---|
| 1. Pre-Convocation Degree | Rs.1500/- in person | Rs. 1550/- by Post |
| 2. Convocation Degree (Duplicate) | Rs. 2000/- in person | Rs. 2100/- By Post |
| 3. Provisional Certificate | Rs. 400/- Person | Rs. 450/- By Post |
| 4. Migration Certificate | Rs. 400/- in person | Rs. 450/- By Post |
| 5. Consolidated Memo | Rs.300/- in person | Rs.350/- By Post |
| 6. Duplicate Memo | Rs.300/-in person | Rs. 350/- By Post |
| 7. Name Correction in Memo | Rs.200/- in person | Rs. 250/- By Post |

8. Verification of Authentification Certificates Rs.1000/-

All the Demand Drafts should be taken in favour of **"Registrar, Potti Sreeramulu Telugu University, Hyderabad"** in any Nationalised Bank, Payable at Hyderabad.

For obtaining the above certificates the reguisition letter to be address to the Controller of Examination, Potti Sreeramulu Telugu University, Hyderabad.

**18. కోర్సు నిర్వహణ**

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులలో తగినంతమంది విద్యార్థులు ప్రవేశం పొందినప్పుడు మాత్రమే కోర్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ విషయంలో విశ్వవిద్యాలయం పూర్తి హక్కును కలిగి ఉంటుంది. కోర్సులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన న్యాయపరమైన లావాదేవీలు ఏమైనా ఉన్నట్లయితే అవి హైదరాబాద్ పరిధిలోనే పరిష్కరించుకోవలసి ఉంటుంది.

**గమనిక :** కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒరిజినల్ మెమో, ప్రొవిజినల్ సర్టిఫికెట్లు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపడం జరుగుతుంది. ఇందుకు విద్యార్థి ఏ విధమైన రుసుం చెల్లించనవసరం లేదు. విద్యార్థులు సమర్పించే దరఖాస్తు ఫారాలు అన్నీ దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ సిఫారసుతో సమర్పించాలి.

★ ★ ★

# విద్యార్థులు  తరచుగా అడిగే ప్రశ్నలు

1. **కోర్సులో ప్రవేశం పొందిన తర్వాత కాంటాక్ట్ తరగతులు ఎప్పుడు నిర్వహింపపడతాయి?**

   **సమాధానం:** కొత్తగా కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రతిసంవత్సరం కాంటాక్ట్ తరగతులు హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది.

2. **ఒక కోర్సులో ప్రవేశం పొందిన తర్వాత మరొక కోర్సుకు**

   **సమాధానం:** విద్యార్థులు ప్రవేశ సమయంలో చేరిన కోర్సులో కొనసాగలేనపుడు ఆ విద్యార్థి మరొక కోర్సుకు మారడానికి అవకాశం ఉంది. ఇలాంటి విద్యార్థులు ఆ విద్యాసంవత్సరం కాంటాక్ట్ తరగతులు ప్రారంభానికి ముందుగానే విశ్వవిద్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకోసం రూ. 500/-ల డి.డి. ని కూడా సమర్పించాలి.

3. **ఏదైనా ఒక మాధ్యమంలో ప్రవేశం పొందిన తర్వాత  మరో మాధ్యమం మార్పు చేసుకోవడానికి అవకాశం ఉందా?**

   **సమాధానం:** విద్యార్థులు మాధ్యమం మార్పు చేసుకోదలచినట్లయితే అది పరీక్షలకు దరఖాస్తు చేసేలోపే రూ. 500/-ల రుసుం చెల్లించి మార్చుకోవాలి.

4. **కోర్సు మెటీరియల్ ఎప్పుడు అందజేస్తారు?**

   **సమాధానం:** విద్యార్థులు కోర్సులో ప్రవేశం పొందిన వెంటనే కోర్సు మెటీరియల్ అందజేయడం జరుగుతుంది. పోస్ట్ ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు దరఖాస్తులు అందిన 10 రోజుల్లో మెటీరియల్ పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుంది.

5. **దరఖాస్తు ఫారాలు ఏ సమయంలో సమర్పించాలి?**

   **సమాధానం:** విశ్వవిద్యాలయం పనివేళల్లో సమర్పించాలి.

6. **మొదటి వార్షిక పరీక్షలు రాసిన తర్వాత రెండవ / ఆపై తరగతుల కోసం సంబంధించిన కోర్సు ఫీజు, పరీక్ష ఫీజు ఎప్పుడు చెల్లించాలి?**

   **సమాధానం:** మొదటి/ ఆపై సంవత్సరాల కోర్సులకు పరీక్షలు రాసిన విద్యార్థులు పరీక్షలు రాసిన వెంటనే తదుపరి సంవత్సరం కోర్సులకు నిర్దేశించిన ఫీజు, పరీక్ష ఫీజు డి.డి. రూపంలో సమర్పించి  వెంటనే పుస్తకాలు పొందవచ్చు.

7. **ప్రవేశ సమయంలో  ఒరిజినల్ సర్టిఫికెట్స్ చూపించాలా?**

   **సమాధానం:** కోర్సులో ప్రవేశం పొందే విద్యార్థులు ప్రవేశ సమయంలో  ఒరిజినల్ సర్టిఫికెట్స్ చూపించి వెంటనే తీసుకెళ్ళవచ్చు. పోస్ట్ ద్వారా పంపే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తిరిగి విశ్వవిద్యాలయమే స్పీడ్ పోస్టు ద్వారా పంపడం జరుగుతుంది.

8. **మొదట ఎంపిక చేసుకున్న పరీక్షా కేంద్రాన్ని మార్చుకోవచ్చా?**

   **సమాధానం:** సహేతుకమైన కారణాలు ఉంటే విద్యార్థి తాను మొదట  ఎంపిక చేసుకున్న పరీక్షా కేంద్రాన్ని మార్చుకోవచ్చు. దీనికోసం నెలరోజుల ముందుగా పరీక్షల నియంత్రణాధికారికి అభ్యర్థన లేఖ సమర్పించాలి.

9. **విద్యార్థులు కాంటాక్టు తరగతులకు తప్పనిసరిగా హాజరవ్వాల్సి ఉంటుందా?**

   **సమాధానం:** విద్యార్థులు తమ అవసరాన్ని బట్టి హాజరవ్వవచ్చు.

10. **బ్యాక్‌లాగ్ పరీక్షఫీజు విడిగా కట్టాలా?**

    **సమాధానం:** బ్యాక్‌లాగ్ పరీక్షలు రాసేవారు కూడా ఫీజు  విడిగా చెల్లించాలి.

వెల : రూ. 300/-
Price : Rs. 300/-


దూరవిద్యాకేంద్రం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.

**CENTRE FOR DISTANCE EDUCATION**

**POTTI SREERAMULU TELUGU UNIVERSITY**

Lalitha Kalakshetram, Public Gardens, Hyderabad – 500 004

Phones : (Direct: 040-23241923), 23230435, 23230641, Extn: 357, 344

Website: www.teluguuniversity.ac.in., email: distance@teluguuniversity.ac.in


D.D.No.............................

Date: ...............................

# ప్రవేశ దరఖాస్తు ఫారం :: 2019 – 2020
# Admission Application Form :: 2019 – 2020

అభ్యర్థి ఇటీవలి పాస్ పోర్టు సైజు ఫోటో ఇక్కడ అతికించాలి.
Applicant's latest passport size photograph to be affixed here.

| | | | |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ / హాల్ టిక్కెట్ నెం. (కార్యాలయ వినియోగార్థం) **Registration/Hall Ticket No. (For Office Use only)** | | కోర్సు పేరు **Programm Name** | |
| | | మాధ్యమం **Medium** | |

DD. No. ___________ Date ______________ Rs. _________ Bank Name, Branch ________________________________

డిడి నం. ___________ తేది ______________ రూ. __________ బ్యాంకు పేరు, బ్రాంచి________________________________

**కోర్సు ఫీజు వివరాలు : డి.డి.ని రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ పేరిట ఏదేని జాతీయబ్యాంకులో మాత్రమే తీయాలి.**

**(D.D. to be drawn in favour of the "Registrar, Potti Sreeramulu Telugu University, Hyderabad"from any nationalized bank)**

| | | |
|---|---|---|
| 1. | అభ్యర్థి పూర్తి పేరు<br>Name of the Candidate in full | |
| 2. | ఆధార్ కార్డు నం.<br>Aadhar Card No. | |
| 3. | తండ్రి / భర్త పేరు<br>Father's / Husband's Name | |
| 4. | తల్లి పేరు<br>Mother's Name | |
| 5. | పుట్టిన తేది, వయస్సు<br>(ఎస్.ఎస్.సి., లేదా తత్సమాన రికార్డుల్లో ఉన్న విధంగా)<br>Date of Birth & Age<br>(As per SSC records or an equivalent certificate) | |
| 6. | ఉత్తర, ప్రత్యుత్తరాలకు చిరునామా<br>Address for Communication | |
| 7. | స్థిర చిరునామా<br>Permanent Address | |
| 8 | ఫోన్ నెం., మొబైల్, ఈ–మెయిల్<br>Telephone No., Mobile, E-mail | |
| 9. | జాతీయత / Nationality | |

**10. ఈ కింది వాటిలో మీకు వర్తించే అంశంపై (✓) గుర్తు పెట్టండి**

**Please tick (✓) the appropriate column**

| పురుషుడు Male | స్త్రీ Female |
|---|---|

| వివాహిత Married | అవివాహిత Unmarried |
|---|---|

| ఎస్.సి. S.C. | ఎస్.టి. S.T. | బి.సి. B.C. |
|---|---|---|

| A | B | C | D |
|---|---|---|---|

| జనరల్ General | మైనారిటీ Minority |
|---|---|

| వికలాంగుడు Phy. Handicapped |
|---|

| ఉద్యోగి Employed | నిరుద్యోగి Unemployed | పట్టణవాసి Urban | గ్రామవాసి Rural |
|---|---|---|---|

జిల్లా : రాష్ట్రం : దేశం :

District : State : Country :

**11. విద్యార్హతల వివరాలు (Educational Qualifications)**

| కోర్సు పేరు Name of the Course | యూనివర్సిటీ పేరు Name of the University | హాల్ టిక్కెట్ నం. Hall Ticket No. | ఉత్తీర్ణత పొందిన సంవత్సరం, నెల Year, Month of Pass | ద్వితీయ భాష Second Language | ఐచ్ఛిక విషయాలు Optional Subjects | మార్కుల శాతం Percentage of Marks |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

**12. గుర్తింపు పుట్టుమచ్చలు (Identification marks)**

1. ________________________________________
2. ________________________________________

పైన పేర్కొన్న వివరాలు వాస్తవమైనవని అంగీకరిస్తున్నాను. వాటిలో తప్పుడు సమాచారం, లోపాలు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయం నాపైన క్రమశిక్షణారాహిత్యం కింద తగిన చర్య తీసుకోవచ్చు. విశ్వవిద్యాలయం ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగా చదివిన తరువాత ఈ దరఖాస్తును పూర్తి చేశాను. విశ్వవిద్యాలయం నియమ నిబంధనలకు నేను బద్ధుడనై ఉంటానని ప్రతిన చేస్తున్నాను.

I hereby declare that the above particulars are true to the best of my knowledge and belief. In case of any defect or false information found in the above particulars, at a later date, the University can take disciplinary action against me. I also declare that I have carefully read the prospectus of the university and I solemnly pledge to follow the rules and regulations stipulated by the University from time to time.

తేది: **అభ్యర్థి సంతకం**

Date: ***Signature of the Candidate***

***(for Office Use)***

1. Photo copies of the certificates attached: (i) Age Proof (ii) S.S.C. Marks Memo (iii) Intermediate Marks Memo (iv) Degree Marks Memos (v) Provisional Certificate (vi) Degree Certificate (vii) Migration Certificate.
2. Received the original certificates after verification along with study material and ID card.

***Signature of the Candidate***

## దూరవిద్యాకేంద్రం

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.

| | |
|---|---|
| **Regular Exams** | |
| **Backlog Exams** | |
| **Improvement Exams** | |

## CENTRE FOR DISTANCE EDUCATION

## POTTI SREERAMULU TELUGU UNIVERSITY

Lalitha Kalakshetram, Public Gardens, Hyderabad – 500 004.

## పరీక్ష దరఖాస్తు ఫారం (EXAM APPLICATION FORM)

| **పరీక్షాకేంద్రం Exam. Centre (✓)** |
|---|
| హైదరాబాద్/Hyderabad |
| రాజమండ్రి/ Rajahmundry |
| వరంగల్/ Warangal |
| శ్రీశైలం/ Srisailam |
| కూచిపూడి/Kuchipudi |

(దరఖాస్తు పూర్తి చేసే ముందు సూచనలు చదవాలి. అభ్యర్థి స్వదస్తూరితో దరఖాస్తు పూర్తి చేయాలి)
(Read the instructions carefully before filling the form. Fill it in your own handwriting)

**I / II / III / IV / V / VI year**
**మొదటి / రెండవ / మూడవ / నాల్గవ / ఐదవ / ఆరవ సం.**

| | |
|---|---|
| వార్షిక పరీక్షలు – 201<br>Annual Exams – 201 | హాల్ టికెట్ నం.<br>**Hall Ticket No.** |

| | | |
|---|---|---|
| కోర్సు :<br>**Course :** | మాధ్యమం:<br>**Medium :** | కోర్సులో చేరిన సం. :<br>**Year of Admission:** |

**పరీక్ష ఫీజు చెల్లింపు వివరాలు (Examination Fee particulars):**

DD. No. __________ Date ___________ Rs. _________ Bank Name, Branch ____________________________
డిడి నం. __________ తేది ___________ రూ. __________ బ్యాంకు పేరు, బ్రాంచి_________________________________

**డి.డి.ని రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ పేరిట ఏదేని జాతీయ బ్యాంకులో మాత్రమే తీయాలి.**

**(D.D. to be drawn in favour of the "Registrar, Potti Sreeramulu Telugu University, Hyderabad"from any nationalized bank)**

| | |
|---|---|
| పాస్ పోర్టు సైజు ఫోటో అతికించాలి.<br>Affix latest passport size photograph | **1.** అభ్యర్థి పూర్తి పేరు :<br>**Name of the Candidate in Full:** |
| | **2.** ఆధార్ కార్డు నం.<br>**Aadhar Card No.** |
| | **3.** తండ్రి పేరు:<br>**Father's Name:**<br>**4.** తల్లి పేరు:<br>**Mother's Name:** |

4. అభ్యర్థి పుట్టుమచ్చల వివరాలు (1) ______________________________________________
   Identification Marks (2) ______________________________________________

5. అభ్యర్థి పరీక్ష రాయదలచుకున్న పేపర్ల వివరాలు (టైటిల్ తో సహా):
   Details of the papers appearing with Titles:

| | | |
|---|---|---|
| **(1)** | **(2)** | **(3)** |
| **(4)** | **(5)** | **(6)** |

6. గతంలో ఈ కోర్సుకు సంబంధించిన పరీక్షకు హాజరయ్యారా? అవును / లేదు :
   Have you appeared earlier for this examination? Yes / No :
   హాజరై వుంటే గత హాల్ టికెట్ నెంబరు :
   If yes, give Hall Ticket No.

7. ఇంతకుముందు ఎప్పుడైనా పబ్లిక్ పరీక్షలలో డిబార్ / రస్టికేట్ చేయబడినట్లయితే వాటి వివరాలు :
   Whether any time you got debarred or rusticated in earlier Public examinations? If so furnish the details in a separate sheet.

8. ఇంప్రూవ్ మెంట్, బ్యాక్ లాగ్ పరీక్షలకు హాజరయ్యేవారు ఈ ప్రాస్పెక్టస్ లోని పేజి నెంబరు ............లో ఇందుకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా చదివి అందులో పేర్కొన్న విధంగా దరఖాస్తు సమర్పించవలసి ఉంటుంది.

If appearing for improvement along with annual examination, enclose the original marks memos. Those who have passed all papers in the I & II years annual exam within the course period are only eligible to appear for improvement in the subsequent examinations. Candidates will get a single chance for improvement.

| కోర్సు పేరు / విషయం<br>Name of the course and subject | పరీక్ష రాసిన సంవత్సరం<br>Year of the examination appeared | ఇంప్రూవ్ మెంట్ వ్రాసే పేపర్లు<br>Papers appearing for improvement | ఇంప్రూవ్ మెంట్ వ్రాసే పేపర్లు సాధించిన మార్కులు<br>Marks obtained in the papers for which appearing for improvement |
|---|---|---|---|
| | | | |

9. ఉత్తర, ప్రత్యుత్తరాలకు చిరునామా : ____________________________________________

Address for Correspondence : ____________________________________________

10. సంప్రదించదగిన ఫోన్ నెం. ______________________________

Contact Telephone No. ______________________________

దరఖాస్తులో తెలిపిన వివరాలన్నీ వాస్తవమైనవని ధ్రువీకరిస్తున్నాను.

I do hereby declare that the above particulars, furnished by me, are true and correct to the best of my knowledge.

Date: ***అభ్యర్థి సంతకం***

Place: ***Candidate's Signature***

---

**సూచనలు (INSTRUCTIONS TO CANDIDATES)**

1. అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ సంవత్సరాలకు సంబంధించిన వార్షిక పరీక్షలకు హాజరవుతున్నట్లయితే దరఖాస్తు పత్రాలు వేర్వేరుగా సమర్పించాలి.
   The candidate should submit separate application for each year of annual examination.
2. రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు వేరువేరుగా దరఖాస్తులు సమర్పించాలి.
   Separate applications should be submitted for Regular, Backlog and Improvement Examinations
3. పూర్తి చేసిన దరఖాస్తులను దూరవిద్యాకేంద్రంలో నిర్దేశించిన గడువు తేదీలోగా సమర్పించాలి.
   Filled in applications should be submitted to the Director, Centre for Distance Education before due date.
4. డి.డి. వెనుక అభ్యర్థి పేరు, కోర్సు పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు తప్పనిసరిగా రాయాలి.
   Write the name of the candidate, course, Registration number on the back of DD
5. అభ్యర్థి రిజిస్ట్రేషన్ నెంబరు / హాల్ టికెట్ నెంబరు విధిగా పేర్కొనవలసి ఉంటుంది.
   Candidate should mention the Registration No./ Hall Ticket No. in the prescribed column.
6. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు పరిశీలించడం జరగదు.
   Incomplete applications will be summarily rejected.

**Office Copy**

# దూరవిద్యాకేంద్రం
# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
# CENTRE FOR DISTANCE EDUCATION
# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

REGULAR ☐ BACKLOG ☐ IMPROVEMENT ☐

| పరీక్షాకేంద్రం Exam. Centre (✓) |
|---|
| హైదరాబాద్/Hyderabad |
| రాజమండ్రి/ Rajahmundry |
| వరంగల్/ Warangal |
| శ్రీశైలం/ Srisailam |
| కూచిపూడి/Kuchipudi |

వార్షిక పరీక్షలు–201_____
Annual Examinations 201____

**అనుమతి పత్రం**
**Hall Ticket**

**హాల్ టిక్కెట్ నెం.**
**Hall Ticket No.**

గమనిక : అభ్యర్థులు ఈ హాల్ టిక్కెట్ వెనుక ఉన్న సూచనలు తప్పక పాటించాలి. **(Note: Candidates must follow instructions mentioned overleaf.)**

**కోర్సు:**
**Course:**

**మాధ్యమం:**
**Medium :**

**I / II / III / IV / V / VI year**
మొదటి / రెండవ / మూడవ / నాల్గవ / ఐదవ / ఆరవ సం.

పాస్ పోర్టు సైజు ఫోటో అతికించాలి.
Affix latest passport size photograph

అభ్యర్థి పూర్తి పేరు :
**Name of the Candidate in Full:**
ఆధార్ కార్డు నం. **Aadhar Card No.**
తండ్రి పేరు:
**Father's Name:**
తల్లి పేరు:
**Mother's Name:**
అభ్యర్థి పుట్టుమచ్చల వివరాలు (1) ____________
**Identification marks (2)** ____________

అభ్యర్థి పరీక్షలకు హాజరవుతున్న పేపర్ల వివరాలు (పేపరు నెంబరు, టైటిల్ రాయాలి) (Papers in which the candidate is appearing (Paper number and title)

| | | |
|---|---|---|
| (1) | (2) | (3) |
| (4) | (5) | (6) |

అభ్యర్థి సంతకం
**Signature of the Candidate**

డైరెక్టర్
**Director**

పరీక్షల నియంత్రణాధికారి
**Controller of Examinations**

---

**Candidate Copy**


# దూరవిద్యాకేంద్రం
# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
# CENTRE FOR DISTANCE EDUCATION
# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

REGULAR ☐ BACKLOG ☐ IMPROVEMENT ☐

| పరీక్షాకేంద్రం Exam. Centre (✓) |
|---|
| హైదరాబాద్/Hyderabad |
| రాజమండ్రి/ Rajahmundry |
| వరంగల్/ Warangal |
| శ్రీశైలం/ Srisailam |
| కూచిపూడి/Kuchipudi |

వార్షిక పరీక్షలు–201_____
Annual Examinations 201____

**అనుమతి పత్రం**
**Hall Ticket**

**హాల్ టిక్కెట్ నెం.**
**Hall Ticket No.**

గమనిక : అభ్యర్థులు ఈ హాల్ టిక్కెట్ వెనుక ఉన్న సూచనలు తప్పక పాటించాలి. **(Note: Candidates must follow instructions mentioned overleaf.)**

**కోర్సు:**
**Course:**

**మాధ్యమం:**
**Medium:**

**I / II / III / IV / V / VI year**
మొదటి / రెండవ / మూడవ / నాల్గవ / ఐదవ / ఆరవ సం.

పాస్ పోర్టు సైజు ఫోటో అతికించాలి.
Affix latest passport size photograph

అభ్యర్థి పూర్తి పేరు :
**Name of the Candidate in Full:**
ఆధార్ కార్డు నం. **Aadhar Card No.**
తండ్రి పేరు:
**Father's Name:**
తల్లి పేరు:
**Mother's Name:**
అభ్యర్థి పుట్టుమచ్చల వివరాలు (1) ____________
**Identification marks (2)** ____________

అభ్యర్థి పరీక్షలకు హాజరవుతున్న పేపర్ల వివరాలు (పేపరు నెంబరు, టైటిల్ రాయాలి) (Papers in which the candidate is appearing (Paper number and title)

| | | |
|---|---|---|
| (1) | (2) | (3) |
| (4) | (5) | (6) |

అభ్యర్థి సంతకం
**Signature of the Candidate**

డైరెక్టర్
**Director**

పరీక్షల నియంత్రణాధికారి
**Controller of Examinations**

## సూచనలు :: INSTRUCTIONS

1. అభ్యర్థి ప్రవేశం విశ్వవిద్యాలయం నిబంధనలకనుగుణంగా లేదని భావిస్తే అభ్యర్థి సర్టిఫికెట్ ఎప్పుడైనా రద్దు చేయడానికి విశ్వవిద్యాలయం అధికారం కలిగి ఉంటుంది.

   This university reserves the right to cancel the certificate of the candidate at any stage when it is detected that the candidate's admission to the examination is against rules.

2. పరీక్షలు మొదలు కావడానికి పది నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్ష హాలులో తమకు కేటాయించిన సీట్లలో ఉండాలి. పరీక్ష మొదలైన అరగంట తరువాత వచ్చే అభ్యర్థులు పరీక్షకు అనుమతించబడరు.

   Candidates should occupy their seats atleast 10 minutes before the scheduled time. Those who come 30 minutes late to the scheduled time will not be allowed to enter the examination hall.

3. పరీక్షలు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ / బాల్ పెన్నులతో మాత్రమే రాయాలి.

   The candidates have to write the examination with blue or black ink / ball pens only.

4. అదనపు సమాధాన పత్రాలు ఇవ్వబడవు. Additional Answer Sheets not issued.

5. పరీక్ష ప్రారంభం తరువాత చివరి అరగంట ముందు వరకు అభ్యర్థులు పరీక్ష పత్రంతో బయటకు వెళ్ళడానికి అనుమతించబడరు. అభ్యర్థులు మధ్యలో వెళ్ళిపోదలిస్తే పరీక్షా సమయంలో 2/3వ వంతు సమయం పూర్తయిన తరువాత ఆ ప్రశ్నాపత్రం ఇన్విజిలేటర్ కు ఇచ్చి వెళ్ళడానికి అనుమతించడం జరుగుతుంది.

   The candidates should not leave the examination hall with question paper 30 minutes before the scheduled duration. The candidates are allowed to leave the examination hall after completion of 2/3rd time of examination period by handing over the question paper to the invigilator.

6. పరీక్ష హాలులోకి ఎలాంటి పుస్తకాలు, కాగితాలు, సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు తీసుకురాకూడదు. నిబంధనలు ఉల్లంఘించిన అభ్యర్థులు పరీక్ష హాలు నుండి బహిష్కరించబడతారు.

   Carrying books, papers and cell phones, calculators etc., to the examination hall are prohibited. The candidates violating the rules shall be expelled from the examination hall.

7. అభ్యర్థులు ప్రతి పరీక్షకు వారి హాల్ టిక్కెట్ విధిగా వెంట తెచ్చుకోవాలి. పరీక్షాధికారులు అడిగిన వెంటనే చూపించాలి.

   Candidates should carry their hall tickets along with them every day and should produce the same for inspection on demand.

8. అభ్యర్థి పూర్తి చిరునామా (ఫోన్ నెంబర్ తో సహా) ______________________________
   Candidate's complete address (with Phone No.) ______________________________


## సూచనలు :: INSTRUCTIONS

1. అభ్యర్థి ప్రవేశం విశ్వవిద్యాలయం నిబంధనలకనుగుణంగా లేదని భావిస్తే అభ్యర్థి సర్టిఫికెట్ ఎప్పుడైనా రద్దు చేయడానికి విశ్వవిద్యాలయం అధికారం కలిగి ఉంటుంది.

   This university reserves the right to cancel the certificate of the candidate at any stage when it is detected that the candidate's admission to the examination is against rules.

2. పరీక్షలు మొదలు కావడానికి పది నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్ష హాలులో తమకు కేటాయించిన సీట్లలో ఉండాలి. పరీక్ష మొదలైన అరగంట తరువాత వచ్చే అభ్యర్థులు పరీక్షకు అనుమతించబడరు.

   Candidates should occupy their seats atleast 10 minutes before the scheduled time. Those who come 30 minutes late to the scheduled time will not be allowed to enter the examination hall.

3. పరీక్షలు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ / బాల్ పెన్నులతో మాత్రమే రాయాలి.

   The candidates have to write the examination with blue or black ink / ball pens only.

4. అదనపు సమాధాన పత్రాలు ఇవ్వబడవు. Additional Answer Sheets not issued.

5. పరీక్ష ప్రారంభం తరువాత చివరి అరగంట ముందు వరకు అభ్యర్థులు పరీక్ష పత్రంతో బయటకు వెళ్ళడానికి అనుమతించబడరు. అభ్యర్థులు మధ్యలో వెళ్ళిపోదలిస్తే పరీక్షా సమయంలో 2/3వ వంతు సమయం పూర్తయిన తరువాత ఆ ప్రశ్నాపత్రం ఇన్విజిలేటర్ కు ఇచ్చి వెళ్ళడానికి అనుమతించడం జరుగుతుంది.

   The candidates should not leave the examination hall with question paper 30 minutes before the scheduled duration. The candidates are allowed to leave the examination hall after completion of 2/3rd time of examination period by handing over the question paper to the invigilator.

6. పరీక్ష హాలులోకి ఎలాంటి పుస్తకాలు, కాగితాలు, సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు తీసుకురాకూడదు. నిబంధనలు ఉల్లంఘించిన అభ్యర్థులు పరీక్ష హాలు నుండి బహిష్కరించబడతారు.

   Carrying books, papers and cell phones, calculators etc., to the examination hall are prohibited. The candidates violating the rules shall be expelled from the examination hall.

7. అభ్యర్థులు ప్రతి పరీక్షకు వారి హాల్ టిక్కెట్ విధిగా వెంట తెచ్చుకోవాలి. పరీక్షాధికారులు అడిగిన వెంటనే చూపించాలి.

   Candidates should carry their hall tickets along with them every day and should produce the same for inspection on demand.

8. అభ్యర్థి పూర్తి చిరునామా (ఫోన్ నెంబర్ తో సహా) ______________________________
   Candidate's complete address (with Phone No.) ______________________________